ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Gram: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

BIRTHDAY & WEDDING CAKES
Specialists
KARACHI BAKERY
మోజంజాహి మార్కెట్ సికింద్రాబాద్ బ్యాంక్ ఎదుట, హైదరాబాద్ ఫోన్ 48502
(Khan & Sons)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

రాజ్యానికు రాష్ట్రానికు మన్నికను గుర్తుచుకోండి
గణేష్ రోలింగ్ షట్టర్స్ తయారు చేయువారు
గణేష్ రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్సు
1-8-1024 కవాడిగూడ సికింద్రాబాద్-8 ఫోన్ 77757

సంపుటి : 13 సంచిక 295 * సికిందరాబాద్ 19—8—1973 అదివారం * 4 పేజీలు : 14 పైసలు

యుద్ధఖైదీలు, బాంగ్లాదేశ్‌లోని పాకిస్తానీల సమస్యలపై చర్చలు ప్రారంభం

సంప్రదింపులు ప్రయోజనకరంగా ఉన్నట్టు హక్సార్ వాఖ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (పి టి.ఐ యు ఎన్ ఐ)

భారత-పాక్ ప్రతినిధి వర్గాల మధ్య నేడిక్కడ ప్రారంభమైన రెండవ విడత చర్చలలో బాంగ్లాదేశ్ యుద్ధఖైదీల విచారణ బాంగ్లాదేశ్‌లోని పాకిస్తానీ జాతీయుల పునరావాసం ప్రస్తావనకు వచ్చినట్టు తెలుసున్నది.

యుద్ధఖైదీల సమస్యకాక మానవతా సమస్యలన్నీ పరిశీలనకు వచ్చే విధంగా చర్చల పరిధిని స్వయం దేయడానికి పాకిస్తాన్ విముఖత చూపడంవల్ల తొలి రోజు చర్చలు మందగతిని పడవలసి యుస్ ఐ. తలపెట్టుచున్నది

నాలుగున్నర గంటలపాటు రెండు సమావేశాలలో జరిగిన చర్చలు ప్రయోజనకరమైనవని భారత ప్రతినిధివర నాయకుడు శ్రీ హక్సార్ వ్యాఖ్యానించగా పాక్ ప్రతినిధివర్గనాయకుడు చర్చల సరళిపై ఎటి వ్యాఖ్యానమూ చేయనిరాకరించారు

పాక్ ప్రతినిధివర సభ్యులు రేపు ఆగ్రా చూడడానికి వెళుతున్నారు కాబట్టి చర్చలు తిరిగి పోమవారంనాడు కొనసాగుతాయి

శ్రీ అజీజ్ అహమద్ ఆగ్రా వెళ్ళాలని నిర్ణయించుకోలేదు వెళ్ళకపోతే లాంఛన పాయంగా కాన్ని సమావేశాలు జరుగవచ్చు

ఇవాళ సాయంకాలం చర్చలఅనంతరం భారత ప్రతినిధివర్గ సభ్యులు వరస్పరం సంప్రదించుకొంటూ ఉండిన ప్రతిభా విశేషతలు చూశారు

ప్రధాని శ్రీమతి గాంధీ తమ కార్యాలయం ప్రక్క హాలులో ఉదయ-పూట చర్చలు జరుగుతున్నంతసేపు కార్యాలయంలో కూర్చొని ఉన్నారు చర్చల సరళిని గురించి శ్రీ హక్సార్ ఆమెకు వివరించి ఉంటారు

శ్రీ హక్సార్ నేడొక ప్రకటన చేస్తూ నిన్న జరిగిన చర్చలు ధోరణిపట్ల అసంతృప్తికు స్పష్టీకరణ ఇచ్చారు పాకిస్తాన్ వైఖరి కొంత వ్యతిరేకంగా ఉందని శ్రీ హక్సార్ నిన్న అన్నారు

ఆ మాట అన్నందుకు శ్రీ అజీజ్ అహమద్ తనను దుయ్యబట్టారని శ్రీ హక్సార్ ఇంకా తెలిపారు రావల్పిండిలో తాము జరిపిన చర్చలు పూర్తగా నిరుపయోగమైనవని అన్న అభిప్రాయం కాదని ఉభయ పక్షాల మధ్య ఉన్న అగాధాన్ని తగ్గించడానికి మాత్రమే పాకిస్తాన్ ప్రతినిధివర్గం కొంత "వ్యతిరేక ధోరణి నవలంబించిందని అన్నానని శ్రీ హక్సార్ అన్నారు

శ్రీ హక్సార్ ఈ విధంగా సమాయిక ఇబ్బందులు పాకిస్తాన్ ఇవాళ కొంత వంకర ధోరణి అవలంబించిందని పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు

రావల్పిండి చర్చలలో వచ్చిన రెండు అంశాలు — ఒకటి యుద్ధ ఖైదీల విచారణ సమస్యను విడదీయడం రెండవది బాంగ్లాదేశ్‌లోని పాకిస్తాన్ జాతీయుల నిర్వాసనం వారి సంఖ్యాధిక్యతలపై బాంగ్లాదేశ్ తటస్థ అభిప్రాయాలను శ్రీ హక్సార్ శ్రీ అజీజ్ అహమద్‌కు ఆయన సహచరులకు తెలిపి ఉంటారని భావిస్తున్నారు

యుద్ధ ఖైదీల విచారణ సమస్యను ఉత్పాత పాకిస్తాన్-బంగ్లాదేశ్‌ల మధ్య చర్చ కోసం వదలవేయాలని రావల్పిండి చర్చల అనంతరం ఒక సీనియర్ పాక్ అధికారి సూచించారు ఈ చర్చలు పూర్తయిన మీదట బాంగ్లాదేశ్ యుద్ధ నేరాల విచారణ కోసం కొనసాగుతున్న 195 మంది పై చేయబడ్డ భారతదేశ నిర్బంధంలోనే ఉండాలన్నది పాకిస్తాన్ అభిప్రాయం

బాంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ జాతీయుల సమస్యపై బాంగ్లా నాయకులు పరిశీలన జరుపుతామని అప్పటి పాక్ ప్రతినిధులన్నారు పాక్ ప్రతినిధులు ఈ విషయంలో తమ వైఖరిని తెలిపినదీలేనిదీ తెలియదు

చర్చలు ఎప్పటివరకు సాగేది ఇదమిత్థంగా తెలియనప్పటికి ఇవాళ మంగళవారం నాటికి పూర్తి కావచ్చు ననుకొంటున్నారు

బాంగ్లాదేశ్‌లో 109 మంది పాకిస్తాన్ యుద్ధఖైదీల విచారణ, పాకిస్తాన్‌లో 203 మంది బెంగాలీల విచారణలను పస్తుతానికి వాయిదావేసే భారత దేశంలోని 93 వేల పాక్ యుద్ధఖైదీలు పాకిస్తాన్‌లోని 4 లక్షల బెంగాలీలు బాంగ్లాదేశ్‌లోని 62వేల పాకిస్తానీల పరస్పరాయింపు సమస్యల పరిష్కారానికు అనుకూలమైన వరణ మేర్పడగలదని దౌత్యవర్గాలంటాయి అభిప్రాయ పడుతున్నట్టు ఆంధ్రభూమి ప్రత్యేక విలేకరి ఢిల్లీ నుండి తెలుపుతున్నారు

నిన్నటి చర్చలలో గాయపడిన వారిలో మరొకరు నేడు మరణించడంతో మృతుల సంఖ్య ఎనిమిదికి పెరిగింది.

గుండె నిబ్బరం కోల్పోవద్దని ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ, ఆగస్టు 18 పి టి ఐ.

కష్టాలవల్ల గుండె నిబ్బరం కోల్పోవద్దని ధైర్యంగా సవాలును ఎదుర్కొనాలని దేశ ప్రజలకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఉద్బోధించారు నవభారత నిర్మాణానికి గత 25 సంవత్సరాలలో ప్రాతిపదిక ఏర్పడిందని ఆమె అన్నారు

నిన్న పిలుపు అర్థమయ్యే విధంగా భారత దేశ పురోభివృద్ధి దిగ్దిశేశ లక్ష్యాలను వివరిస్తూ కేంద్ర పరిపాలన పక్షపాతం చేసిన గ్రంథానికి వ్రాసిన సందేశంలో ప్రధాని పిలుపు పాయం పకటించారు

కేంద్ర విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్ రేపు ఆవిష్కరించనున్న ఈ గ్రంథాన్ని శ్రీమతి గాంధీ రచించారు

విశాఖపట్నంలో కార్డుకు 30 కిలోల బియ్యం సరఫరా

విశాఖపట్నం, ఆగస్టు 18 యుఎన్ఐ)

రూపాయికి కిలో బియ్యం అమ్మాలని ప్రదర్శన కిడుపగా కార్డు ఒక్కంటికి నెలకు 12 జిల్లాలకు బదులు 30 కిలోల బియ్యం సరఫరాఅయ్యేటు చూసానని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు సి పి ఐ అధ్వర్యంలో ప్రదర్శన జరిగింది దొడ్డుబియ్యం రూపాయి 8 పైసలు సన్నబియ్యం రూపాయి 27 పైసం చొప్పున సరఫరా చేస్తున్నారు

భోపాల్ కాల్పులపై న్యాయవిచారణకు ప్రభుత్వం ఉత్తర్వు

250 మందిఅరెస్టు: కర్ఫ్యూమరోరోజు పొడిగింపు

భోపాల్ ఆగస్టు 18 (పిటిఐ)

భోపాల్ పట్టణంలో నిన్న పరిశీలన కర్ఫ్యూను రేపు ఉదయం వరకు తిరిగి పొడిగించారు

నిన్న ఏడుగురి మృతికి దారితీసిన పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరిపిస్తామని మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి సి సేథీ పకటించారు

ఈ సందర్భంలో ఇప్పటవరకు 10మంది విద్యార్థి నాయకులతోసహా మొత్తం 250 మందిని అరెస్టు చేశారు

కాల్పులలో మృతిచెందిన వారి కుటుంబాలకు గాయపడినవారికి రాష్ట్రతగిలి మరణించిన పోలీసు ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్నట్టు ముఖ్యమంత్రి పకటించారు

నిన్న కర్ఫ్యూ ప్రవేశ పెట్టినప్పటినుండి ఎట్టి అవాంఛనీయ సంఘటన జరుగలేదు కాని ముందు జాగ్రత్తగా కర్ఫ్యూను పొడిగించడం జరిగిందని పోలీసు అధికారి ఒకరు చెప్పారు

సుప్రీంకోర్టు జడ్జిద్వారా విచారణకై విజ్ఞప్తి

మద్రాసు ఆగస్టు 18 (యు ఎన్ ఐ)

భోపాల్‌లో నిన్న జరిగిన పోలీసు కాల్పులపై సుప్రీంకోర్టు జడ్జిద్వారా న్యాయ విచారణ జరిపించాలని సోషలిస్ట్ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు శ్రీ జమునా ప్రసాద్ శాస్త్రి నేడిక్కడ కోరారు

ధరల తగ్గుదలకై ప్రభుత్వ నిష్క్రియత్వం

కె యస్ నారాయణ విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఆగస్టు 18

సత్వరంగా ధరల పెరుగుదల సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు కనబడడంలేదని వినియోగదారుల రక్షణ సంఘం గౌరవ ప్రధాన కార్యదర్శి శ్రీ కె ఎస్ నారాయణ నేడొక ప్రకటనలో విమర్శించారు

మహారాష్ట్రలోవలె మిలియంమానుల దోపిడి వ్యాపారస్థులు ఆహార ధాన్యాల నిల్వలను ధరలను సార్వత్రికంగా తగ్గించేట్లు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకూ ఎట్టి చర్య తీసుకొనలేదని ఆయన అన్నారు.

అరెస్టయిన రైల్వే సిబ్బందిలో 95 శాతం విడుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 18 పి టి ఐ

లోకో సిబ్బంది సమ్మె సందర్భంగా అరెస్టయిన రైల్వే ఉద్యోగులలో 95 శాతం మందిని విడుదల చేసారనీ రైల్వే అనిల్ విద్వంసకాండకు పాల్పడినవారిపై అరెస్టయినవారని జాబితాను పరిశీలించి విడుదలచేయడం జరిగిందనీ రైల్వే మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు తెలియజేసారు.

యుద్ధఖైదీల సమస్య చర్చలద్వారాపరిష్కారం: భుట్టో ఆశాభావం

న్యూఢిల్లీ ఆగస్టు 18 (యు ఎన్ ఐ)

చర్చలద్వారా 90 వేల మంది పాక్ యుద్ధఖైదీల పునరావాస సమస్యపై ఒక ఒప్పందం కుదరగలదని పాకిస్తాన్ ప్రధాని శ్రీ భుట్టో ఆశాభావం వ్యక్తం చేసినట్టు రేడియో పాకిస్తాన్ నేడు పేర్కొన్నది

యుద్ధ నేరస్థులపై విచారణ జరపడమంటే పాకిస్తానీయులు మానవతుండా కొంత గాయాలను సృష్టించినట్టు కాగలదనీ ఒక జర్మన్ జర్నలిస్టుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో భుట్టో అభిప్రాయపడ్డారు

జంటనగరాలలో చాలినంత కిరోసిన్

హైదరాబాద్ ఆగస్టు 19 (యు ఎన్ ఐ)

జంటనగరాలలో చాలినంత కిరోసిన్ నిల్వలు ఉన్నాయని ఎలాంటి ఇబ్బంది పరిస్థితిలేకుండా వినియోగదారులు కిరోసిన్‌ను కొనుక్కోవచ్చునని హైదరాబాద్ సికింద్రాబాద్ కిరోసిన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ కె పుల్లయ్య నేడిక్కడ చెప్పారు

బెలూచిస్తాన్ సమస్యకు రాజకీయ పరిష్కారం

ఎలిఖాన్ సూచన

న్యూఢిల్లీ ఆగస్టు 18 (యు ఎన్ ఐ)

బలూచిస్తాన్‌లో ఉత్పన్నమయిన రాష్ట్రాంగ సంబంధమయిన సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని అన్వేషించడం పాకిస్తాన్ వాసాన్ పరిస్థితి తటస్థించి ఇంకా మిగిలిఉన్న పాకిస్తాన్ విచ్ఛిత్తికే దారితీయగలదని నేషనల్ అవామీపార్టీ నాయకుడు ఖాన్ అబ్దుల్ వలీఖాన్ ప్రభృతులు హెచ్చరించారు

సాయుధ బలగాల సహాయంతో దేశాన్ని పాలించాలనే పట్టుదల విధానం అతి త్వరలో దారితీస్తున్నదని బలూచిస్తాన్ నాయకులు అభిప్రాయపడినట్టు వాకిస్తాన్ న్యాయవాది మాజీ మంత్రి కిసూర్ ప్రభృతుల విమర్శించారు

బెలూచిస్తాన్ అటుపిమ్మట సరిహద్దు రాష్ట్రాలలోని మిలిటరీ వారిని కేంద్ర పభుత్వం గుర్తించి నిరాకరిస్తే కేంద్రంలోని మిలిటరీ పార్టీనికూడా అనుగుణించి నిరాకరించవలసివస్తుందని వలీఖాన్ అన్నారు

మాజీగవర్నర్ మాజీముఖ్యమంత్రితో ఇటీవల పలువురు నేషనల్ అవామీపార్టీనాయకులను బెలూచిస్తాన్‌లో అరెస్టుచేసారు

తమిళనాడులో ధాన్యం సేకరణ ధర హెచ్చింపు

మద్రాసు ఆగస్టు 18 యు ఎన్ ఐ)

ఆంధ్ర ధాన్యం సేకరణ ఒక క్వింటాలకు 10 రూపాయలు పెంచినట్టు తమిళనాడు ఆహారశాఖ మంత్రి శ్రీ మన్నార్ పి నారాయణస్వామి నేడు పకటించారు ధాన్యం లభించేటందా 25 శాతం నుండి 33 వాయిదా 3 శాతానికి పెంచినట్టు ఆయన చెప్పారు

ఈ దృష్ట్యా మొత్తధాన్యం సేకరణధర 49 రూపాయల నుండి 59 కి మధ్యరకం ధాన్యంధర 58 నుండి 68కూ సన్న ధాన్యం సేకరణ ధర 60 నుండి 66 కూ మేలరకం ధాన్యంధర 64 నుండి 68 కి పెరిగింది

హక్సార్ అజీజ్ చర్చలు ఫలించాలని షేఖ్ అబ్దుల్లా ఆకాంక్ష

న్యూఢిల్లీ ఆగస్టు 18 (పి టి ఐ)

ఢిల్లీలో చర్చల నిమిత్తం వచ్చిన పాక్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ అజీజ్ అహమద్ ఇవాళ అనుకోకుండా షేఖ్ అబ్దులాను కలుసుకోవడం జరుగుచేసినది

శ్రీ హక్సార్‌తో మొదటి విడత చర్చలు ముగిసి అయితకుంటారానే పధానిని చూడడానికి వెళ్ళిన శ్రీ అబ్దులా ఎదురు పడారు

శ్రీ అజీజ్‌ను చూడగానే శ్రీ అబ్దులా ఆయనను ఆలింగనం చేసుకొని చర్చలు ఫలించాలని తన ఆకాంక్షను పకటించారు

అక్టోబర్ 2 నుండి సత్యాగ్రహం

సుబ్బారెడ్డి ప్రకటన

గుంటూరు ఆగస్టు 18

అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతినాడు పత్యేకాంధ్ర ఉద్యమాన్ని పునః పారంభిస్తామని వేర్పాటువాద కాంగ్రెస్ నాయకుడు శ్రీ బి వి సుబ్బారెడ్డి పకటించారు పత్యేక ఆంధ్రరాష్ట్రం తన జీవిత లక్ష్యమనీ ఈ లక్ష్యాన్ని సాధించేవరకు విశ్రమించేదీలేదని శ్రీ సుబ్బారెడ్డి నేడు ఇక్కడ కృష్ణా గుంటూరు, ప్రకాశం జిల్లాల వేర్పాటువాదుల సమావేశంలో పకటించారు

గాంధీ జయంతినాడు శాంతియుతమైన పద్ధతిలో సత్యాగ్రహం పారంభిస్తామని శ్రీ సుబ్బారెడ్డి పకటించారు ఈ మహాసభ పారంభంలో శ్రీ సుబ్బారెడ్డి జాతీయ పతాకంతోపాటు పత్యేకాంధ్ర పతాకాన్ని ఆవిష్కరించారు

పెద్దింటిరీ మొదటివారంలోగానీ రెండవ వారంలోగానీ హైదరాబాద్‌లో జరుగనున్న కేంద్ర సమితి సమావేశంలో ఆందోళన కార్యక్రమాన్ని వివరంగా రూపొందిస్తానని ఈ సారి ఉద్యమం క్రమశిక్షణాయుతంగా శాంతియుతంగా సాగిస్తామని పభుత్వోద్యోగులను విద్యార్థులను ఉద్యమంలోకి దించలేమనీ శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు

రాష్ట్రవిభజనకు అంగీకరించినప్పటికీ పాలకులలో కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతాయని ఆయన హెచ్చరించారు

సమైక్య రాష్ట్ర పరిరక్షణకు ఉద్దేశించిన ఎట్టి పతిపాదన వచ్చినా అంగీకరించరాదని ఈ సభలో మాట్లాడిన వక్తలలో చెక్కుమంది కోరారు

ఎట్టి షరతులు రక్షణలేని సమైక్య రాష్ట్రానికికూడా సమ్మతించరాదని కృష్ణా జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కోటేశ్వరరావు కోరారు ఉద్యమాన్ని తీవ్రతరం చేయడానికి వెంటనే పిలుపు ఇవ్వాలని ఆయన కోరారు.

షరతులేని సమైక్య రాష్ట్రం గురించి ఎటి పతిపాదన ఇంతవరకు కార్యాచరణ సమితికి అందలేదు కాబట్టి అంగీకరించడానికిగానీ వ్యతిరేకించడానికిగానీ వీలు కానికి ఎట్టి అభ్యంతరం లేదని శ్రీ చలసుబ్బారాయుడు అన్నారు పత్యేకాంధ్ర రాష్ట్రంతప్ప మరేమార్గంలేదని శ్రీ సుబ్బారాయుడు పకటించారు

పత్యేక ఆంధ్రరాష్ట్రంలోనే ఆంధ్ర ఉద్యోగులకు మేలు జరుగుతుందని ఎన్ జి వోల నాయకుడు శ్రీ వెంగళరెడ్డయ్య అన్నారు

ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి వెంటనే కార్యక్రమాన్ని రూపొందించాలని పారమిటు సభ్యుడు శ్రీ వి. సత్యనారాయణ కోరారు

సమైక్యతావాదులు చిలికిలు విభేదాలు చాలా ఉన్నా వేర్పాటువాదులు మాత్రం ఒక్కతాటిపైన నిలచి ఉండడం ముదావహమని పార్లమెంటు సభ్యుడు శ్రీ మద్దిసుబ్బయ్య అన్నారు ఏది ఏమయినా చివరకు రాష్ట్ర విభజన జరిగి తీరుతుందని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు

శాసన సభ్యుడు శ్రీ పసంత నాగేశ్వరరావు గుంటూరు మునిసిపల్ చైర్మన్ శ్రీ కె టోలు హనుమయ్య శాసన సభ్యుడు శ్రీ ఎం ఆర్ అప్పారావు మంగళగిరి పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ గంగాధరరెడ్డి పభృతులు రాష్ట్రాన్ని విభజించాలని కోరారు

శ్రీ కాసు వెంకటరెడ్డి ఈ పభుత్వ అధ్యక్షత వహించారు.

మంత్రిపర్గం ఏర్పడిన తర్వాతే ఉప ఎన్నికలు

కేంద్రానికి రాష్ట్రపభుత్వ నూచన

హైదరాబాద్, ఆగస్టు 18 యుఎన్ఐ)

ఆంధ్ర పదేశ్ అసెంబ్లీకి ఏ ఉపఎన్నిక కూడా రాష్ట్రపతిపాలన సమయంలో జరగక పోవచ్చునని తెలిసింది రాష్ట్రంలో పస్తుతం ఏడు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగవలసి ఉన్నది

పభుత్వం పునర్వ్యవస్థీకరించబడే వరకు ఉప ఎన్నికలు జరపవలసిన అవసరంలేదని భావిస్తున్నట్టు రాష్ట్రపతి పాలన మొదట అరునెలలపై కేంద్రానికి రాష్ట్ర పభుత్వం పంపిన నివేదికలో పేర్కొన్నారు

సిద్ధిపేట పరీక్షా కేంద్రం పునరుద్ధరణకై వైస్‌చాన్సెలర్‌కు విజ్ఞప్తి

హైదరాబాద్ ఆగస్టు 18 పి టి ఐ

కలెక్టరు జిల్లా పోలీసు సూపరింటెండెంటు రిపోర్టును పురస్కరించుకొని రద్దు చేసిన సిద్ధిపేట పరీక్షా కేంద్రాన్ని పునరుద్ధరించాలని సిద్ధిపేట జిల్లా శాసనసభ్యులు శ్రీయుతులు మదన్ మోహన్ రామలింగారెడ్డి తీరగా సానుభూతితో పరిశీలించగలనని తాత్కాలిక వైస్‌చాన్సెలర్ శ్రీ దేవులపల్లి రామానుజరావు హామీ ఇచ్చారు

ఆగస్టు 20 నుండి జరుగవలసిన పరీక్షలు వాయిదాపడవచ్చునని శ్రీ రామానుజరావు చెప్పినట్టు శ్రీ మదన్ మోహన్ తెలిపారు

వేర్పాటువాద నాయకులతో 24న అధిష్ఠానవర్గం చర్చలు

బి. వి. సుబ్బారెడ్డి, చెన్నారెడ్డి ప్రభృతులను ఢిల్లీకి ఆహ్వానించిన సూచన

(ఆంధ్రభూమి పత్యేక పతినిధి)

న్యూఢిల్లీ ఆగస్టు 19

ఆంధ్ర పదేశ్ సమస్య పరిష్కారానికి రూపొందించిన పథకం గురించి అధిష్ఠాన వర్గం త్వరలో రాష్ట్ర నాయకులతో చర్చలు జరుపనున్నట్టు తెలిసినది

తెలంగాణా పాంతం నుండి డాక్టర్ చెన్నారెడ్డి శ్రీ పి వి నరసింహారావులను, ఆంధ్ర పాంతం నుండి శ్రీ బి వి సుబ్బారెడ్డి శ్రీ జనిరెడ్డిని ఈ చర్చలకి రమ్మని రాలని ఆహ్వానించినట్టు తెలిసినది

24వ తేదినగాని 25వ తేదినగాని ఈ చర్చలు జరుగవచ్చునని భావిస్తున్నారు

రాష్ట్ర రాజకీయ రంగంలో ఉద్రిక్తత తొలగించడానికి రాష్ట్ర ఉభయ పాంతాలలోని వివిధ వర్గాలవారితో జరిపిన చర్చలు ఆధారంగా ఈ పథకం రూపొందించినట్టు అధిష్ఠాన వర్గానికి సన్నిహితులైన వారు చెప్పారు

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ పి వి రావు ఈ పథకానికి తుదిరూపం ఇచ్చినట్టు తెలిసినది శ్రీ పి వి రావు ఇదివరకు పాంతాలలోని వివిధ వర్గాలవారితో జరిపిన చర్చలు ఆధారంగా ఈ పథకం రూపొందించినట్టు అధిష్ఠాన వర్గానికి సన్నిహితులైన వారు చెప్పారు

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ పి వి రావు ఈ పథకానికి తుదిరూపం ఇచ్చినట్టు తెలిసినది శ్రీ పి వి రావు ఇదివరకు పధానిని చూడడానికి వెళ్ళినప్పుడు ఇందిరాగాంధీని కలిసి ఈ పథకం గురించి వివరించారు

వేర్పాటువాద నాయకులు ఇక్కడికివచ్చిన తరువాత తెలుగు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకరయ్యశర్మను అతరువాత శ్రీ ఉమాశంకర్ దీక్షితను శ్రీ కె సి పంతను కలిసి చర్చలు జరపుతారు

ఈ పథకం వివరాలను ఇక్కడి రాజకీయ వర్గాలవారు చాలా రహస్యంగా ఉంచుతున్నారు

'ప్రత్యేక రాష్ట్రంలోనే ఆంధ్రులకు న్యాయం'

నచివాలయ సిబ్బంది పునరుద్ఘాటన

హైదరాబాద్ ఆగస్టు 18 పి టి ఐ

పత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడే ఆంధ్రులకు సరియైన దుర్నియోగం ఆంధ్రులకు జరిగే అన్యాయాలు అంతమవుతాయని ఆంధ్రపదేశ్ సచివాలయ సిబ్బంది సంఘం తన దృఢవాణి పాయాన్ని పునరుద్ఘాటించింది

సంఘం కార్యవర్గం నిన్న సమావేశమై ఈ మేరకు ఒక తీర్మానం ఆమోదించింది

నర్సుల సమ్మె నిషేధానికి నిర్ణయం

న్యూఢిల్లీ ఆగస్టు 19 (యు ఎన్ ఐ)

పభుత్వ ఆసుపత్రులలోని నర్సుల సమ్మె చట్టవిరుద్ధమని పేర్కొంటూ ఆ సమ్మెవల్ల ఏర్పడిన పరిస్థితి తెలుగోకోడానికి రక్షణ నిబంధనలను ఉపయోగించాలని పభుత్వం నిర్ణయించింది

అభినందనలు

తెలుగు చలనచిత్ర చరిత్రలో ఒకే వారంలో కనీ, వినీ ఎరుగని అపూర్వ కలెక్షన్లు! మిమ్ములను ఆనందడోలికలలో వూగించుతున్న ఇంద్రధనుస్సు!

కృష్ణ నిర్మించిన పద్మాలయా పిక్చర్స్
దేవుడు చేసిన మనుషులు
కలర్ఫుల్ మల్టీకలర్
కథ-పటా జి హనుమంతరావు దర్శకత్వం బి రామచంద్రరావు B.A.(హన్స్)
సంగీతం జి ఆదిశేషగిరిరావు B.A.

మొదటివారం వసూళ్లు

బసంత్	హైదరాబాద్	రు: 65 104.
కమల్	హైదరాబాద్	రు: 13.769.
మీరా	హైదరాబాద్	రు: 17.248.
చిత్రాణి	సికిందరాబాద్	రు: 46.921.
సరోజ్	వరంగల్	రు: 34.572.
అశోక్	నిజామాబాద్	రు: 25.286.
రాఘవ మహల్	ఖమ్మం	రు: 31.354.
	మొత్తం	రు: 2,94.254.

ఈ చిత్రం ఇంతటి విజయాన్ని సాధించుటకు తోడ్పడిన ప్రేక్షకులకు మా హార్దిక అభినందనలు.

మీ
పద్మాలయ పిక్చర్స్
మద్రాసు
శ్రీ తారకరామ ఫిలింస్
సికిందరాబాద్

పంచాంగం

ఆదివారం - ఆగస్టు 19

శ్రీ సిద్ధార్థి నామ సంవత్సరం శ్రావణ కృష్ణ పంచమి ఉదయం 7-35 నిముషాల వరకు తదుపరి షష్ఠి అర్ధరాత్రి గం 2-40 నిముషాల వరకు తర్వాత శ్రవణ నక్షత్రం రాత్రి గం 10-49 నిముషాల వరకు గం 12-28 నిముషాల వరకు

దినమంతయూ సర్వసాధారణంగా అశుభము

ఉదయము ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్నేహములేవనీకూ, వ్యాపారంగ సంబంధి వివిధములకూ గృహప్రవేశమందు మార్పులకూ వ్యాపార సంబంధ వివిధములకూ శుభము కాదు

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ శుభములు ఉద్యోగ ప్రయత్నములకూ శుభముకాదు

వ్యాపారరంగం:- వెండి బంగారములు స్థిరము, షేర్లు దర తగ్గును నూనెలు మూనె గింజలు పతి ఒనపదార్థ యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

ఆదివారం, 19 ఆగస్టు 1973

వికసిత సువార్తా పుష్పాంజలి

క్రమేణం మూడు సంవత్సరాల పాటు దేశంలోని కార్మిక వర్గాలవారు సమ్మెల గురించీ యాజమాన్య వర్గాలవారు "లాకౌట్ల" గురించీ ఆలోచించకుండా తదేకంగా శ్రమించి వస్తూత్పత్తిని పెంచాలని రాష్ట్రపతి వి వి గిరి మొన్నటి స్వాతంత్ర్యదినోత్సవ సందేశంలో ఉద్బోధించారు:- యావద్భారతంలోనూ రైలింజను పనివారి సమ్మె అప్పుడే ముగిసింది - అది రాష్ట్రపతి మనస్సులో మెదిలి ఉండాలి - ప్రస్తుత పరిస్థితిలో ఎటువంటి సమ్మెలైనా సరే తగవని శ్రీ వి వి గిరి తరుచుగా హెచ్చరిస్తున్నారు - స్వాతంత్ర్యోత్సవదినం మర్నాడు ఢిల్లీలోని పెద్ద అనువర్తులన్నింటిలోనూ నర్సులు నిరవధికంగా సమ్మె ప్రారంభించారు - వేతనాలు పెంచాలనీ, డెన్సు అలవెన్సూ లాండ్రీ అలవెన్సూ హెచ్చించాలనీ కోరుతూ సమ్మె మొదలుపెట్టారు - ఆ మర్నాటినుండి అంటే శుక్రవారంనుండి బొంబాయిలోనూ మహారాష్ట్రలోనూ గవర్నమెంటు మునిసిపల్ అనువర్తుల "రెసిడెంట్" డాక్టర్లు సుమారు 2 వేల మంది సమ్మె ప్రారంభించారు - అధికవేతనాలూ ఇతోధిక సౌకర్యాలూ కావాలంటున్నారు.- ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ప్రెసిడెంటుగారు యీ డాక్టర్ల సమ్మెపట్ల సానుభూతి ప్రకటించారు - సమ్మె కొనసాగుతున్నది

అధికధరలకు వ్యతిరేకంగా భోపాల్‌లో విద్యార్థులు మూడు రోజులపాటు నడిపిన ఉద్యమ పలితంగా మొన్న శుక్రవారంనాడు పోలీసులు కాల్పులు జరిపారు - కాల్పుల్లో 10 మంది మరణించారు- భోపాల్‌లో కర్ఫ్యూ విధించారు - పరిస్థితి నిమ్మళంగా ఉందని అదుపులో ఉందని అధికారులన్నారు:- ఉద్యమ సమయంలో 150 మంది "దుష్టవర్తకులను" పోలీసులు అరెస్టు చేశారు.- అధిక ధరల వ్యతిరేకోద్యమం పదిమంది ప్రాణాలను బలిగొన్నది

వచ్చే శుక్రవారంనాడు ఆంధ్రప్రదేశ్ మొత్తం బంద్ జరుపాలని ఉభయ కమ్యూనిస్టుపార్టీల సోషలిస్టుపార్టీ రాష్ట్రాలకు నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు - ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వ వైఫల్యంవల్ల నిరసనగా బంద్‌ను విజయవంతం చేయాలన్నారు

సెప్టెంబరు మొదటి వారంలో తమిళనాడు బంద్ జరుపాలని అక్కడి రాష్ట్రాలకు అలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌నాయకులు సన్నాహాలుచేస్తున్నారు తక్కిన ప్రతిపక్షాలను వివిధ కార్మిక యూనియన్లను తమతో కలిసి రావలసిందిగా ఆహ్వానిస్తున్నారు

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే గారు మొన్న విలేకరులతో మాట్లాడుతూ బాక్ మార్కెట్ వర్తకులకు సరుకు అక్రమంగా దాచేసున్నవారికి, వస్తువులు కల్తీ చేసున్నవారికి యావజ్జీవకారాగారశిక్ష విధించడానికి వీలుగా భారత శిక్షాస్మృతిని సవరించాలని కేంద్రాన్ని కోరనున్నటు చెప్పారు:- కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్‌గారు ఎరువులు కల్తీచేసున్నవారిని మొన్న హెచ్చరిస్తూ భారత రక్షణ చట్టంక్రింద వాళ్లపైన చర్యతీసుకుంటామని అన్నారు

అత్యవసర వస్తువులకు ధరలు నిర్ణయిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వ- మొన్న గురువారంనాడు భారతి రక్షణచట్టం కింద ఉత్తర్వులు జారీచేసింది - రక్షణచట్టాన్ని ప్రయోగించినా వర్తకులూ దుకాణదారులూ కొతరు చెయ్యలేదు - చట్టాన్ని ఒకమూలకు నెట్టి తమకు తోచిన ధరలకే వస్తువులు విక్రయిస్తున్నారు - చాలా రకాల వస్తువులు వెంటనే మార్కెటునుండి అదృశ్యమైనాయి

పెట్రోలు నాఫా లూబ్రికెంట్లు మొదలైన పెట్రోలియం పదార్థాల ధరలు పెంచాలని కేంద్రప్రభుత్వం మొన్న నిర్ణయం తీసుకున్నది.- 1 కిరోసిన్ నూనెను మాత్రం మినహాయించారు.- విదేశాలనుండి దిగుమతి అయ్యే క్రూడాయిలు ధర పెరిగినందువల్ల ఇక్కడి ధరలు పెంచక తప్పలేదట - తదితర వస్తువుల ధరలన్నీ విపరీతంగా హెచ్చుతున్న సమయంలో పెట్రోలుధర పెంచడం సమంజసం కాకున్నా గత్యంతరం లేదట - పెట్రోలుధర రాబోయే నెలలో ఇంకా ఇంకా పెరిగి డిసెంబరునాటికి లీటరు రెండు రూపాయిలు కావచ్చునట

ఢిల్లీనుండి నిన్న వెలువడిన వార ప్రకారం అయిదవ ప్రణాళికాంతానికి జనాభా పెరుగుదలను 26 శాతానికి తగ్గించడం అసంభవమని కుటుంబనియంత్రణ భావిస్తున్నదట -1947ఆగస్టు17 నాటికి మన దేశ జనాభా 35 కోట్లు - ఇరవై ఆరు సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాతి ఇవాళ దేశ జనాభా 57కోట్లు - అనగా స్వాతంత్ర్య భారతంలో జనాభా 22కోట్లు పెరిగింది - చాలుగవ ప్రణాళికాంతానికి జనాభా పెరుగుదల 89శాతం నుండి 42శాతానికి తగ్గుతుందని మొదట్లో వేసుకున్న అంచనా తారుమారైంది మహా అయితే 36 శాతానికి తగవచ్చునట - ఇప్పటికంటా ప్రారంభం కాని అయిదవ ప్రణాళిక ముగిసేనాటికి ఎంతకు తగ్గుతుందో అంచనా వెయ్యడం సాధ్యం కాదట:- డబ్బు లేనందువల్ల ఆ యిదవ ప్రణాళికలో కుటుంబనియంత్రణ కార్యక్రమాలకు 560కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు.- అయిదవ ప్రణాళికాంతానికి జనాభా

ఆహారధాన్యాల సమస్య పరిష్కారానికి ఎరువుల అధికోత్పత్తి

రామగుండం ఫెర్టిలైజర్ ఫ్యాక్టరి జనరల్ మేనేజర్ ప్రకటన

హైదరాబాద్ ఆగస్టు 18

దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక బాధలకు ప్రధానకారణంగా ఆహారధాన్యాల ఉత్పత్తి తక్కువగావడమేనని రామగుండం ఫెర్టిలైజర్ ఫ్యాక్టరి జనరల్ మేనేజర్ శ్రీ కె వి అంథోనీ అన్నారు రసాయనిక ఎరువుల గనుక ఎక్కువగా వాడితే ఈ పరిస్థితి తప్పుతుందని కాదని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా ఫ్యాక్టరిఆవరణలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించిన ఆయన విలేకరులతో రామగుండం ఫెర్టిలైజర్ కర్మాగారం నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసేందుకు ఉద్యోగులందరూ పునరంకితం కావాలని ఆయన కోరారు

వరంగల్ జిల్లాలో మొదటిపంటకు సమృద్ధిగా నీరు

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్ ఆగస్టు 18

వరంగల్లు జిల్లాలోని అన్ని వ్యవసాయ వర్తకులలో 75 శాతం నీరువచ్చినదని వరంగల్లు జిల్లాకలెక్టర్ శ్రీ కె మారవరావు చెప్పారు

రామప్ప లక్నవరం, గణపురం సరస్సులలోకి మొదటిపంటకు కావలసిన మేర నీరు వచ్చినది కాని పాలాల సరస్సులోకి ఇంకా కావలసినంతనీరు రాలేదని శ్రీ మారవరావు చెప్పారు

మహబూబాబాద్ తాలూకాలోని అన్ని తటాకాలు నుంచలు పూర్తిగా నిండినవని ఆ తాలూకాలో వ్యవసాయానికి మొదటి పంటకు నీరు పుష్కలంగా ఉందని కలెక్టర్ అన్నారు

మొత్తం జిల్లాలో ఇప్పటివరకు 60వేల ఎకరాలలో నాటువేయటం పూర్తి అయినదనీ ఇంకా నాట్లు కార్యక్రమం కొనసాగుతూందని అన్నారు మొత్తంజిల్లాలో 4446 నీటివనరులు కింద పతి సంవత్సరం 2 10 000 ఎకరాలభూమి సాగు చేయబడుతూందని ఇందులోగాను ఇప్పటివరకు 60 వేల ఎకరాలలో నాటువడిందని ఆయన తెలిపారు

పునాస పెరుగు పరిస్థితి గురించి మాట్లాడుతూ మొత్తం జిల్లాలో ప్రతి సంవత్సరం 5 96 000 ఎకరాలు సాగుచేయబడుతుందని అయితే ఈసంవత్సరం 5 88 వేల ఎకరాలు సాగు అయిందనీ అన్నివేరు కాలా బాగా ఉన్నాయని, అన్నారు మొత్తం మీద భూదాన ఫెర్టిలైజర్ కంపెనీ 50 శాతం 60 శాతంవరకు రాగలదని కలెక్టర్ అని పాయపడినారు

స్థలాలపై పరిమితి విధింపు హౌసింగ్ బోర్డు పథకాలకు అడ్డురాదు

గవర్నరు సలహాదారు వి. కె. రావు హామీ

హైదరాబాదు ఆగస్టు 18 యు ఎన్ ఐ

పట్టణ ప్రాంతాలలో స్థలాలపై విధించిన పరిమితి ఎత్తివేయటంవల్ల ఆంధ్రప్రదేశ్ హౌసింగ్‌బోర్డు గృహనిర్మాణ కార్యక్రమాలకు అవరోధం ఏర్పడబోదని గవర్నరు సలహాదారు శ్రీ వి కె రావు నేడిక్కడ యూసుఫ్‌గూడాలో ఇంటిగ్రేటెడ్ హౌసింగ్ పథకానికి వార భోత్సవంలోనూ అన్నారు

స్థలాలపై వెంట ఎక్కువగాలేని ఆదాయాలలో అల్పాదాయ మధ్యాదాయవర్గాల వారికి ఇళ్ల నిర్మాణాలని శ్రీ రావు హౌసింగ్‌బోర్డును కోరారు

పదమూడేళ్లనుండి పనిచేసున్న హౌసింగ్‌బోర్డు ఎంతో అభివృద్ధి సాధించ వలసిందని మాతనో వ్యవహారాలతో నిర్మాణ కార్యక్రమం కొనసాగించాలని ఆయన ఉద్బోధించారు

పానిచ్‌గాం కార్యదర్శి శ్రీ పి ఆర్ విఠల సమావేశానికి అధ్యక్షత వహించగా కేటాయింపు పూర్వకంగా రెండు వుంటగా 16 కోట్లు అయిందని తెలిపారు ఇందులో

ఉచితంగా కృష్ణాష్టక శ్లోకాల ప్రతులు పంపిణీ

హైదరాబాద్ ఆగస్టు 18

ఈ నెల 21న శ్రీకృష్ణ జయంతి ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు శ్రీ కృష్ణాష్టక శ్లోకాలను పఠించి కంఠస్థం చేయడానికి వీలుగా తెలుగు పద్యరూపంలో ఉన్నవి కంచిపురంలోని కంచికామకోటిమఠం ఉచితంగా ప్రచురించి విద్యాసంస్థలకు హిందూమతస్థులు ఉపకరించి, పతులు కావాలి మఠం మేనేజరుకు తెలియజేయవచ్చు

అమీర్‌పేటలో వైశ్యబ్యాంకుశాఖ

హైదరాబాద్ ఆగస్టు 18

వైశ్యబ్యాంకు అమీర్‌పేటశాఖకు వైశ్య బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎమ్ ఆర్ ఆర్య నిన్న ఉదయం ప్రారంభోత్సవం చేశారు

నగరంలో ప్రారంభించిన వైశ్యబ్యాంకు శాఖలలో యిది నాలుగవది రాష్ట్రంలో ఈ బ్యాంకుశాఖలు 24 వరకు వున్నాయి

'రాష్ట్రపతి పాలనలో ప్రభుత్వోద్యోగులకు న్యాయం జరుగలేదు'

సమాఖ్య అధ్యక్షుడు మూలి విమర్శ

హైదరాబాద్, ఆగస్టు 18 యు ఎన్ ఐ

తెలంగాణాలోని ప్రభుత్వోద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్రపతి పాలన విధించిన నాటి నుండి ఎట్టి యత్నం జరుగలేదని తెలంగాణా ప్రభుత్వోద్యోగులసంఘం సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఆర్ వి మూలి అన్నారు

హైకోర్టు సుప్రీం కోర్టులు తెలంగాణా ఉద్యోగులకు అనుకూలంగా ఇచ్చిన 187 తీర్పులను పరిష్కరించ అమలు జేయలేదని శ్రీ మూలి అన్నారు

రాష్ట్రాన్ని పరిపాలించాలని హామీలు నిర్ణయించుకుని ఎదురుచూస్తున్న ప్రజలకు ప్రభుత్వోద్యోగులకు రాష్ట్రపతి పాలనను పొడిగించాలని నిర్ణయించడం ఆశ్చర్యం కలిగించిందనీ సమస్యను ఈ విధంగా నాన బెట్టడం రాజ్యాంగం కాదనీ ఆయన అన్నారు

పెరుగుదల శాతాన్ని 25కు దించాలంటే 28కోట్ల 74లక్షల సైరిలైజేషన్ ఆపరేషన్లు జరిపించాలట కోటి 20లక్షల లూప్‌లను అమర్చాలట - అంతేగాక ఒక కోటి 80 లక్షల కృత్రిమ నిరోధకసాధనాల నిరంతర వినియోగాన్ని సాధించాలట - అయితే కేటాయించిన 560 కోట్ల రూపాయల ఖర్చుతో 280 లక్షల సిరిలైజేషన్ ఆపరేషన్లు మాత్రమే సాధ్యమవుతాయట అయితే అదేసమయంలో తదితర జీవనావసర వస్తువుల ధరలు ఇంకా పెరిగితే ఆ మాత్రం ఆపరేషన్లు కూడా సాధ్యంకావట - ధరల పెరుగుదలవల్ల కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు కూడా తీవ్రంగా దెబ్బతింటాయట:-

మాన్యశ్రీ చవాన్‌గారు మొన్న లోక్‌సభలో కొన్ని ప్రశ్నలకు జవాబినూ కిడచిన పదినంవత్సరాలలోను రూపాయి విలువ సలబై ఏడూ పాయింటే ఎనబై రెండు శాతం పడిపోయిందని అంగీకరించారు:- పారిశ్రామిక కార్మికుల జీవనవ్యయం అఖిల భారత సూచిక ప్రకారం 1962నాటికీ 1972నాటికీ రూపాయివిలువ దాదాపు సలబై ఎనిమిదిశాతం పడిపోయింది -

ఒక ప్రముఖ ఇంగ్లీషు వారపత్రిక సంపాదకుడికిచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారు ఆయా విషయాలపై తన అభిప్రాయాలు చెబుతూ జాతీయార్థికస్థితి విమర్శకులంటున్నంత మోరంగా లేదని గట్టిగా చెప్పారు:- స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు ఇదివరకెన్నడూ లేనంత గడ్డు పరిస్థితిని 1973లో దేశం ఎదుర్కొంటున్నమాట యథార్థమేనని అంగీకరిస్తూ ఆందోళన పడవలసిన అవసరం ఎంతమాత్రమూ లేదన్నారు:- కష్ట సుఖాలను సమభావంతో చూడాలని భారతీయ తత్వశాస్త్ర సంప్రదాయాలు ప్రబోధిస్తున్నప్పటికీ మన ప్రజలు ఖేదమోదాలు రెండింటినీ మోతాదుమించి ప్రదర్శించే అలవాటు నుండి బయట పడలేదన్నారు నేటి పరిస్థితిని సమగ్రదృష్టితో సమగ్రంగా నిబ్బరంగా అర్థం చేసుకోవాలని దేశప్రజలకు విజ్ఞప్తి చేశారు:-

ప్రత్యేకరాష్ట్రంఏర్పాటు తెలంగాణ ఆంధ్రకాంగ్రెస్ ఏర్పాటు వాదుల పునరుద్ఘాటన

నెలూరు ఆగస్టు 18 పి టి ఐ

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని వెంటనే ఏర్పాటు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారు అభ్యర్థిస్తూ తీసిన ఇక్కడ సమావేశమైన నెలూరు జిల్లా, కడప జిల్లాల ఏర్పాటు కాంగ్రెస్ వాదుల ప్రాంతీయ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని విడదీయడం వల్ల రాయలసీమ ప్రజలకు జరిగే అన్యాయం పరిహారం కలిగించడానికి ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయవలసి ఉంటుందని తీర్మానంలో పేర్కొన్నారు

సమావేశానికి అధ్యక్షత వహించిన ఏర్పాటువాది కాంగ్రెస్ నాయకుడు శ్రీ బి వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకరాష్ట్ర సాధనకోసం జీవితం త్యాగం చేయడానికైనా సిద్ధంగా నున్నానని అన్నారు ఏర్పాటు మినహా తాము ఏ ప్రత్యామ్నాయాన్నీ కూడా ఆమోదించజాలమని ఆయన పకటించారు

గుంటూరుజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కాసువెంకట్రెడ్డి విశాఖ పరిషత్ అధ్యక్షుడు శ్రీ సి రామస్వామిరెడ్డి తిరుపతి మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీ బి గురువారెడ్డి మాజీమంత్రులు శ్రీయుతులు దేవులపల్లి స్వామి చలసాని సుబ్బారాయుడు కె గోపాలనాయుడు జె ఆంధ్రరావులు ఉపాధ్యక్షుడు శ్రీ జి సి కొండయ్య, బస్ యజమానుల సంఘాధ్యక్షుడు శ్రీ కట్టూరి వెంకటరెడ్డి తదితరులు ప్రసంగించారు

నెలూరు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం గోపాలకృష్ణారెడ్డి తొలుత అతిథులకు స్వాగతం చెప్పారు

షాద్‌నగర్ సమీపంలో లారీ చెట్టుకు ఢీకొని ఒకరి మృతి

(ఆంధ్రభూమి విలేకరి)

షాద్‌నగర్ ఆగస్టు 18

ఇక్కడికి రెండుమైళ్ళ దూరంలో జడ్చర్ల రోడ్డులో నిన్న తెల్లవారుజామున జరిగిన లారీ ప్రమాదంలో ఒక చెట్టుకు ఢీకొనగా ఆ లారీలోని నలుగురికి గాయాలయ్యాయి వారిని హైదరాబాదులోని ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చడానికి తీసుకొనివస్తుండగా గాయపడినవారిలోని ఒకవ్యక్తి మరణించాడు

స్థానిక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి లక్ష్మణరావు ఈకేసు దర్యాప్తు చేస్తున్నారు

ముస్లిమ్‌ల సమస్యలపై ప్రధానితో అబ్దుల్లాచర్చలు

న్యూఢిల్లీ ఆగస్టు 18 (పిటిఐ)

షేక్ అబ్దుల్లా నాయకత్వాన ముస్లిం నాయకులు నేడు ఇక్కడ 90 నిమిషాలపాటు ప్రధాని ఇందిరాగాంధీతో సమావేశమయినారు

ముస్లిమ్‌ల వ్యక్తిపరమైన శాసనాలు అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ వ్యవహారాలు తదితర అంశాలపై ఆ సమావేశంలో జరిగిన చర్చలు చాలా సంతృప్తికరంగా ఉన్నట్లు ఆ ప్రతినిధివర్గ నాయకుడు ఒకరు చెప్పారు

ముస్లిమ్‌ల వ్యక్తిపరమైన శాసనంలో ఎట్టిమార్పులు పరిశీలనీయ ఈ విషయంలో భయపడవలసిన అవసరంలేదనీ ప్రధాని హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది

మొత్తం భారత పథంలో ముస్లిమ్‌లు కలసిపోవడం అవసరమని ఆ ప్రతినిధి వర్గం అంగీకరించింది సంస్కరణలు బాధ్యత తమకే వదలిపెట్టాలని ఆ ప్రతినిధివర్గం అభిప్రాయపడింది

అలీగఢ్ ముస్లిమ్ యూనివర్సిటీవిషయంలో ఇంకా మార్పులు చేయవలసిన అవసరం ఉన్నట్లు తాను భావించడంలేదని ప్రధాని అన్నట్లు తెలుస్తున్నది

సైనికకూటమి దేశాలకు ఆల్జీర్స్ సభలో స్థానం ఉండదని ప్రకటన

ఆల్జీర్స్ ఆగస్టు 18 (ఎపి)

సైనిక కూటములలోని దేశాలకు అలీన రాజ్యాల శిఖరాగ్ర సభలో పాల్గొనడం హోదాలో కూడా స్థానం కల్పించరాదని ఆల్జీరియా వారాసస్థ తెలిసింది

ఈ సంవత్సరంలో ఏదేశంపేరునూ పేర్కొనలేదు అయితే ఆహ్వాన పత్రికలు ఆల్జీర్స్‌లో జరగనున్న ఆ సభకు హాజరయే ఎవరెవరిని పాల్గొనగలమని తులో ఇటీవల జేసిన పకటనను దృష్టిలో పెట్టుకుని ఆ స్పష్టీకరణ జేసి ఉండవచ్చని భావిస్తున్నారు

దుకాణాల సిబ్బందికి చౌకధరకు ఆహార ధాన్యాల పంపిణీ

వర్తకులకు వాసుదేవ్ విజ్ఞప్తి

సికింద్రాబాద్ ఆగస్టు 18

వర్తకులు తమ దుకాణాలలో పనిచేసున్న గుమస్తాలకు చౌకధరకు ఆహారధాన్యాలను పంపిణీచేయాలని ఆంధ్ర ప్రదేశ్ దుకాణాల సిబ్బంది సమాఖ్య అధ్యక్షుడు శ్రీ పి వాసుదేవ్ విజ్ఞప్తి చేశారు

సికింద్రాబాద్‌లోని బట్టల వర్తకులు వెండి బంగారం వర్తకుల సంఘాలు తమ సిబ్బందికి రూపాయికి కిలో చొప్పున బియ్యాన్ని పంపిణీచేయడానికి నిర్ణయించుకొన్నట్టు ఆయన తెలియజేశారు

ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల నిర్వహణ తేదీలు

హైదరాబాద్ ఆగస్టు 18

బి ఏ బి ఎస్ సి పార్ట్ II పరీక్షలు అక్టోబర్ ఒకటవ తేదీ నుండి జరుగుతాయని ఉస్మానియా విశ్వవిద్యాలయం పకటించింది

బి కామ్ పార్ట్ 2 పరీక్షలు అక్టోబర్ 8వ తేదీ నుండి వారంతమవుతాయి ఉస్మానియా మెడికల్ 11వ తరగతి పరీక్షలు కూడ అక్టోబర్ 8 నుండి నిర్వహిస్తారు

ఎమ్ డి ఎమ్ ఎస్ ఇంకా తదితర వైద్య పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా పరీక్షలు అక్టోబర్ 29 నుండి జరుగుతాయి

ఎమ్ బి బి ఎస్ మొదటి సంవత్సరం పరీక్షలు నవంబర్ 12 నుండి పారంభమవుతాయి

ఎమ్ బి బి ఎస్ రెండవ సంవత్సరం పరీక్షలను నవంబర్ 19వ తేదీ నుండి నిర్వహిస్తారు

ఎమ్ బి బి ఎస్ పి పెనల్ పరీక్షలు డిసెంబర్ 3 నుండి పైనల్ పరీక్షలు 1974 జనవరి 23వ తేదీ నుండి జరుగుతాయి

విశాఖపట్టణం సూపర్ బజార్ సిబ్బంది నిరాహారదీక్ష

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, ఆగస్టు 18

వేతనాలు ఇతర అలవెన్సులు పెంచాలని కోరుతూ విశాఖ సూపరుబజార్ సిబ్బంది మొన్న రిలేనిరాహారదీక్షలు పారంభించారు

సిటి ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ పరామర్శకార్యదర్శి శ్రీ కె గురుమూర్తి నిరాహారదీక్షా శిబిరానికి ప్రారంభోత్సవంచేసారు సూపర్ బజార్ సిబ్బందికి తమ సంపూర్ణ మద్దతును పకటించారు.

విశ్వబ్రాహ్మణవిద్యార్థులకు సౌకర్యం

హైదరాబాద్ ఆగస్టు 18

జంటనగరాల విశ్వబ్రాహ్మణ యువజన సంఘం ఆధ్వర్యంలో చార్కమాన్ వద్ద విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు మిడిల్ స్కూల్ స్థాయి వరకూ ఉచిత విద్యాబోధన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు సంఘం అధ్యక్షుడు డాక్టర్ వి ఆనందాచారి తెలియజేశారు

నగరంలో నేడు

ఉదయం 10-30 గంటలకు గోపాలమహల్ పాంతంలోని హనుమాన్ దేవస్థానం వద్ద నవగ్రహ ముదిరాజ్ పద్మశాలీల సంఘానికి నగర మాజీ మేయర్ శాసన సభ్యుడు శ్రీ ఎన్ లక్ష్మీనారాయణ పారంభోత్సవం చేసారు ముదిరాజ్ ఉచిత అస్పత్రికి మాజీ మంత్రి డాక్టర్ ఎమ్ ఎస్ లక్ష్మీనరసయ్య పారంభోత్సవం చేసారు దిప్యూటీ స్పీకర్ శ్రీ సి జగన్నాథరావు సంఘం నియమావళిని ఆవిష్కరించారు

* * *

ఉదయం 10 గంటలకు ఉస్మాన్‌గంజ్ దర్వాజాల ఆవరణలో జంటనగరాల దుకాణాల గుమాస్తాల పత్యేక సమావేశానికి శ్రీ పి వాసుదేవ్ అధ్యక్షత వహిస్తారు

* * *

ఉదయం 10 గంటలకు కొత్తగల్లీలోని విశ్వబ్రాహ్మణ యువజన సంఘం కార్యాలయంలో కార్యవర్గ సమావేశం.

19-8-1973 నుండి 25-8-1973 వరకు

రచన - ప్రొఫెసర్ మూర్తి ఎం ఎ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ 1-9-1113/2 దయానందనగర్ విద్యానగర్ హైదరాబాద్ 44

గ్రహస్థితి

కుజుడు మేషంలో
శని కేతువులు మిధునంలో,
బుధుడు కర్కాటకంలో,
రవి సింహంలో,
